ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 23.01.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

**1.** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా ఈరోజు పరాక్రమ్ దివస్ 2025ను జరుపుకుంటున్నారు. ఈ ఏడాది సుభాష్ చంద్ర బోస్ ఆపదా ప్రబంధన్ పురస్కారానికి సంస్థల విభాగంలో హైదరాబాద్ లోని భారత జాతీయ సముద్ర సమాచార కేంద్రం - ఇంకాయిస్ ఎంపిక అయింది.

2. ఢిల్లీ శాసనసభ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీలు రోడ్ షోలు, ఇంటింటికీ ప్రచారం, బహిరంగ సభలు నిర్వహిస్తున్నాయి

3. పాకిస్థాన్‌తో వాణిజ్య పునరుద్ధరణపై ఆ దేశంతో ఎలాంటి చర్చలు జరగలేదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తెలిపారు.

4. దేశ ఉత్తర, ఈశాన్య ప్రాంతాల్లో రేపటి వరకు తీవ్రమైన చలి పరిస్థితులు కొనసాగుతాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఈ కారణంగా దాదాపు 25 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయని రైల్వే శాఖ తెలిపింది.

**REV. PARAKRAM DIWAS**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి సందర్భంగా ఈరోజు పరాక్రమ్ దివస్ 2025ను జరుపుకుంటున్నారు. మూడు రోజుల పాటు జరిగే ఈ జయంతి వేడుకలను సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నేతాజీ జన్మ స్థలమైన ఒడిశాలోని కటక్ లో నిర్వహిస్తోంది . ఇటీవల

ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో , ప్రధానమంత్రి నరేంద్రమోడీ కూడా పరాక్రమ్ దివస్ గురించి ప్రస్తావి స్తూ... నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశానికి అందించిన సేవలను గుర్తు చేసుకున్నారు. సుభాష్ చంద్రబోస్ దూరదృష్టి, ధైర్య సాహస స్వభావాలు కలిగిన నాయకుడని మోదీ అన్నారు. నేతాజీ గురించి వీలైనంత ఎక్కువగా చదవాలని , ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని యువతను కోరారు.

**సౌండ్ బైట్**

ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు నేతాజీకి నివాళులర్పించి , నేతాజీ జన్మించిన ఇంటి వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తారు . ఈ ఇంటిని ఇప్పుడు సుభాష్ చంద్రబోస్ జ్ఞాపకార్థం మ్యూజియంగా మార్చారు. బారాబతి కోటలో పరాక్రమ్ దివస్ వేడుకలు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ వీడియో సందేశంతో ప్రారంభమవుతాయి. నేతాజీ జీవితంపై ప్రచురించిన పుస్తకం, అరుదైన ఛాయాచిత్రాలు, లేఖలు, పత్రాలను ఈ మ్యూజియంలో ప్రదర్శిస్తారు.

NSD

**NETAJI- PREZ- VP- PM**

పరాక్రమ్ దివస్‌గా జరుపుకునే నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము , ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కడ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులు అర్పించారు. భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత దృఢమైన , స్ఫూర్తిదాయకమైన వ్యక్తులలో నేతాజీ ఒకరని సోషల్ మీడియా పోస్ట్ లో రాష్ట్రపతి పేర్కొన్నారు. స్వాతంత్ర్యం కోసం నేతాజీ ఇచ్చిన స్పష్టమైన పిలుపు లక్షలాది మంది భారతీయులను స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొనేలా ప్రేరేపించిందని రాష్ట్రపతి తెలిపారు.

భారత స్వాతంత్ర్యానికి నేతాజీ ఆదర్శప్రాయమైన అంకితభావం , ఆజాద్ హింద్ ఫౌజ్ ఏర్పాటు ఆయన అసాధారణ దృక్పథానికి , పరాక్రమానికి నిదర్శనమని ఉప రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. భారతదేశాన్ని విదేశీ పాలన నుండి విముక్తి చేయడంలో నేతాజీ శౌర్యం , జాతీయవాదం అసంఖ్యాక భారతీయులకు స్ఫూర్తినిస్తూనే ఉన్నాయని ధన్కడ్ తెలిపారు.

భారత స్వాతంత్ర్య ఉద్యమానికి నేతాజీ సుభాష్ చంద్రబోస్ చేసిన కృషి ఎనలేనిదని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. ధైర్యసాహసాలకు నేతాజీ ప్రతిరూపమని మోదీ పేర్కొన్నారు. ఆయన ఊహించిన భారతదేశాన్ని నిర్మించే దిశగా మనం కృ షి చేయాలని అన్నారు.
NSD

**పురస్కారం:**

ఈ ఏడాది సుభాష్ చంద్ర బోస్ ఆపదా ప్రబంధన్ పురస్కారానికి ఇనిస్టిట్యూషన్ల విభాగంలో హైదరాబాద్ లోని భారత జాతీయ సముద్ర సమాచార కేంద్రం - ఇంకాయిస్ ఎంపిక అయింది. విపత్తు నిర్వహణ రంగంలో సంస్థ అందించిన సేవలకు గాను ఈ పురస్కారానికి ఎంపిక అయింది. దేశంలో విపత్తుల నిర్వహణలో వ్యక్తులు , సంస్థలు అందించే నిస్వార్ధ సేవలను గుర్తించి, గౌరవించేందుకు గాను కేంద్ర ప్రభుత్వం ఈ వార్షిక పురస్కారాలను నెలకొల్పింది. దేశంలో ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడ్డపుడు ఇటీవల అవలంబిస్తున్న నష్ట నివారణకు అవలంబిస్తున్న నివారణ చర్యలు , సంసిద్ధత, సహాయ చర్యల కారణంగా ప్రాణ నష్టం గణనీయంగా తగ్గిందని ప్రభుత్వ లెక్కలు చెబుతున్నాయి. ఏటా ఇదే రోజున ప్రకటించే ఈ పురస్కారం కింద సంస్థలకు 51 లక్షలు, వ్యక్తులకు 5 లక్షల రూపాయిల నగదు , జ్ఞాపికలు అందిస్తారు.

**-------MSL**

**DELHI-ELECTION CAMPAIGN**

70 మంది సభ్యుల ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. బీజేపీ , ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన ప్రముఖ నేతలు రోడ్ షోలు , ఇంటింటికీ ప్రచారం, బహిరంగ సభలు నిర్వహిస్తూ తమ అభ్యర్థులకు మద్దతివ్వాలని ఓటర్లను కోరుతున్నారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఈ మధ్యాహ్నం కిరాడి , కరోల్ బాగ్, జనక్‌పురి నియోజకవర్గాలలో పలు బహిరంగ సభల్లో పాల్గొంటారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్

సింగ్ ధామి - పాలం, ఢిల్లీ కంటోన్మెంట్ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహిస్తారు. మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ఈరోజు సాయంత్రం మాదిపూర్ , రోహిణి నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రచారం జరుపుతారు.

కాగా, ఆమ్ ఆద్మీ పార్టీ నేత సంజయ్ సింగ్ ఈరోజు సాయంత్రం మోతీ నగర్ , మోడల్ టౌన్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రచారం నిర్వహి స్తారు. పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ కూడా కస్తూర్బా నగర్ నియోజకవర్గంలో రోడ్ షో లో పాల్గొని, సాయంత్రం మెహ్రౌలీ , ఛతర్‌పూర్ అసెంబ్లీలో నియోజకవర్గాల్లో బహిరంగ సభల్లో పాల్గొంటారు.

కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ ముస్తఫాబాద్ నియోజకవర్గంలో పార్టీ అభ్యర్థి అలీ మెహదీ తరుపున భారీ ర్యాలీ నిర్వహిస్తారు.

NSD

**JAISHANKAR-US VISIT**

పాకిస్థాన్‌తో వాణిజ్య పునరుద్ధరణపై ఆ దేశంతో ఎలాంటి చర్చలు జరగలేదని విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ తెలిపారు. 2019లో భారత్‌తో వాణిజ్యాన్ని నిలిపివేయాలని పాకిస్థానే నిర్ణయం తీసుకుందని జై శంకర్ తెలిపారు. నిన్న వాషింగ్టన్ DCలో విలేకరులతో మాట్లాడుతూ, భారతదేశం, అమెరికా మధ్య పటిష్టమైన బంధాన్ని ప్రస్తావిస్తూ... రెండు దేశాలు పరస్పరం వాణిజ్యాన్ని, ఇతర రంగాల్లో భాగస్వామ్యాన్ని పంచుకుంటున్నాయని డాక్టర్ జైశంకర్ ఉద్ఘాటించారు.

NSD

**IMD WEATHER**

జమ్మూ-కశ్మీర్-లడఖ్-గిల్గిత్-బాల్టిస్తాన్-ముజఫరాబాద్, హిమాచల్ ప్రదేశ్‌లో రేపటి వరకు అతి శీతల పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. జార్ఖండ్ , అస్సాం, మేఘాలయ, నాగాలాండ్, మణిపూర్, మిజోరాం, త్రిపురలలో రాత్రి, ఉదయం వేళల్లో దట్టమైన

పొగమంచు అలుముకుంటుందని కూడా పేర్కొంది. పశ్చిమ బెంగాల్, సిక్కిం, బీహార్, ఒడిశాలో రేపటి వరకు ఇవే పరిస్థితులు ఉంటాయని ఆ శాఖ తెలిపింది.

NSD

**TRAIN RUNNING LATE**

పొగమంచు కారణంగా దాదాపు 25 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయని రైల్వే శాఖ తెలిపింది. ఈ రైళ్లలో దురంతో ఎక్స్ ప్రెస్, బీహార్ సంపర్క్ క్రాంతి, లక్నో మెయిల్, యుపి సంపర్క్ క్రాంతి, రాజధాని ఎక్స్ ప్రెస్, పూర్వ ఎక్స్ ప్రెస్, ఇతర రైళ్లు ఉన్నాయి. ఈ రైళ్లు నిర్ణీత సమయానికి కనిష్టంగా 30 నిమిషాలు, గరిష్టంగా నాలుగు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయని రైల్వే శాఖ తెలిపింది.

NSD

**VP- BIHAR, UP VISIT**

ఉప రాష్ట్రపతి జగదీప్ ధ న్కడ్ రేపు బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో పర్యటిస్తారు. భారతరత్న కర్పూరి ఠాకూర్ 101వ జయంతి సందర్భంగా బీహార్ లోని సమస్తిపూర్‌లో జరిగే కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి అధ్యక్షత వహిస్తారు. ఈ పర్యటనలో జగదీప్ ధ న్కడ్ ఉత్తర ప్రదేశ్‌లోని లక్నోలో జరిగే ఉత్తరప్రదేశ్ దినోత్సవ వేడుకల్లో కూడా పాల్గొంటారు.

NSD

**PM- BALASAHEB THACKERAY**

ఈరోజు బాలాసాహెబ్ ఠాక్రే జయంతి సందర్భంగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. బాలాసాహెబ్ థాకరే - ప్రజా సంక్షేమా నికి, మహారాష్ట్ర అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత ను ప్రజలు నిరంతరం గుర్తుంచుకుంటారని మోదీ సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు.

NSD

**PRESIDENT- VEER SURENDRA**

ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు వీర్ సురేంద్ర సాయి జయంతి సందర్భంగా రాష్ట్రపతి

ద్రౌపది ముర్ము ఆయనకు నివాళులర్పించారు. తన జీవితాంతం పరాయి పాలనకు వ్యతిరేకంగా పోరాడి అపరిమితమైన ధైర్యసాహసాలు , త్యాగానికి ప్రతీకగా నిలిచారని రాష్ట్రపతి సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుడు వీర సురేంద్ర సాయి ధైర్యం, పోరాటం, అంకితభావం దేశ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని రాష్ట్రపతి అన్నారు.

NSD

**SHUKLA MP-I 23.01.2025**

**REV. PARAKRAM DIWAS**

The Parakram Diwas 2025 will be celebrated today to honour the legacy of Netaji Subhas Chandra Bose on the occasion of his 128th Birth anniversary. The three day celebration is being organized by the Ministry of Culture and will be held in Cuttack, Odisha, which is the birthplace of Netaji. **Recently, in his Mann ki Baat program, Prime Minister Narendra Modi also mentioned Parakram Diwas and remembered the contributions of Netaji Subhas Chandra Bose. Terming Subhash Babu a visionary leader, Mr. Modi said, courage was ingrained in Netaji’s nature. He urged the country's youth to read as much as possible about Netaji and derive inspiration from his life.**

**[SB- PM MODI- TAKE FROM 118TH EPISODE OF MAN KI BAAT]**

Our correspondent reports that the Parakram Diwas 2025 event will be inaugurated by the Chief Minister of Odisha Mohan Charan Majhi.

**[ VC -Adarsh / dubbing ]**

***On the occasion several dignitaries will pay homage to Netaji and hoist the National Flag at the house where Netaji was born, which has now been converted to a Museum dedicated in the memory of Subhas Chandra Bose. The Parakram Diwas celebration at Barabati fort will begin with a video message by Prime Minister Narendra Modi and will feature a Book, Photo and Archival exhibition focused on Netaji’s life, showcasing rare photographs, letters and documents from his remarkable journey. A sculpture workshop and a painting competition-cum-workshop***

***are also being planned on the occasion. The event will also feature cultural performances honouring Netaji's legacy and highlighting the rich cultural tradition of Odisha. Films on Netaji's life will also be screened during the event. Adarsh for Akashvani News, Delhi.***

**<><>ADARSH/RAHISUDDIEN/0731**

**KAH DP-I 23.01.2025**

**NETAJI- PREZ- VP- PM**

President Droupadi Murmu, Vice President Jagdeep Dhankhar, and Prime Minister Narendra Modi have paid tributes to Netaji Subhas Chandra Bose on his birth anniversary, which observes as Parakram Diwas. In a social media post, the President said that Netaji is among the most resolute and inspiring figures in India's freedom struggle. The President added, his clarion call for freedom inspired millions of Indians to join the struggle for independence. The President said that Netaji's relentless determination to achieve freedom and his courageous leadership of Azad Hind Fauj will continue to inspire generations of Indians.

In his message, the Vice-President said, Netaji's exemplary dedication to India's Independence and the formation of Azad Hind Fauj stand as testament to his extraordinary vision and valour. Mr. Dhankhar added that Netaji's valour, nationalistic fervour, and monumental contribution to freeing India from foreign rule continue to inspire countless Indians. He personified selfless devotion to the cause of the motherland.

Prime Minister Modi said that Netaji Subhas Chandra Bose's contribution to India's freedom movement is unparalleled. Mr. Modi added that he epitomized courage and grit. His vision continues to motivate the country as we work towards building the India he envisioned.

**<><><> RAHISUDDIEN/1000**

**KAH DP-I 23.01.2025**

**PM- BALASAHEB THACKERAY**

Prime Minister Narendra Modi today paid homage to Balasaheb Thackeray on his birth anniversary. In a social media post, Mr. Modi remarked that Balasaheb Thackeray is widely respected and remembered for his commitment to public welfare and towards Maharashtra's

development. The Prime Minister added, he was uncompromising when it came to his core beliefs and always contributed towards enhancing the pride of Indian culture.

**<><><>RAHISUDDIEN/1014**

**SHUKLA MP-I 23.01.2025**

**PRESIDENT- VEER SURENDRA**

President Droupadi Murmu has paid tributes to the eminent freedom fighter Veer Surendra Sai on his birth anniversary today. In a social media post, the President said, he set an example of boundless bravery, valor, and sacrifice by fighting against foreign rule throughout his life. The President said that freedom fighter Veer Surendra Sai's courage, struggle, and dedication will always be remembered by the people of the country.

**<><>RAHISUDDIEN/0920**

**SHUKLA MP-I 23.01.2025**

**VP- BIHAR UP VISIT**

Vice President Jagdeep Dhankhar will be on a visit to Bihar and Uttar Pradesh tomorrow. The Vice President will preside over the function to be held at Samastipur, Bihar on the occasion of the 101st birth anniversary of Bharat Ratna Shri Karpuri Thakur. During the visit, he will also attend the Uttar Pradesh Day celebrations in Lucknow in Uttar Pradesh.

**<><>RAHISUDDIEN/0756**

**SHUKLA MP-I 23.01.2025**

**IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold wave conditions in isolated pockets of Jammu-Kashmir-Ladakh-Gilgit-Baltistan-Muzaffarabad and Himachal Pradesh till tomorrow. IMD also predicted dense to very dense fog Conditions to continue to prevail during night and morning hours in Jharkhand, Assam, Meghalaya, Nagaland, Manipur, Mizoram, and Tripura today. The weather agency has also estimated the same fog condition for West Bengal, Sikkim, Bihar, and Odisha till tomorrow.

**<><>RAHISUDDIEN/0750**

**SHUKLA MP-I 23.01.2025**

**TRAIN RUNNING LATE**

Railway has informed that over 25 trains are running late due to fog conditions. These trains include Duronto Express, Bihar Sampark Kranti, Lucknow Mail, UP Sampark Kranti, Rajdhani Express, Poorva Express and among others. Railway said that these trains are running around minimum 30 minutes and maximum four hours delayed from their scheduled time.

**<><>RAHISUDDIEN/0740**

**KAH DP-I 23.01.2025**

**DELHI-ELECTION CAMPAIGN**

Campaigning for 70 member Delhi Assembly polls is in full swing. Prominent leaders of BJP, Aam Aadmi Party and Congress are trying to woo the voters and seek support in favour of their candidates by conducting road shows, door-to-door campaigns and public meetings. Uttar Pradesh Chief Minister Yogi Adityanath will be holding multiple public meetings in Kiradi, Karol Bagh and Janakpuri constituencies starting this afternoon. Meanwhile, Uttrakhand CM Pushkar Singh Dhami will also hit the ground at the Palam and Delhi Cantonment constituencies. Madhya Pradesh Chief Minister Mohan Yadav will also be interacting with the public in the Madipur and Rohini constituencies this evening. On the other hand, Aam Aadmi Party leader Sanjay Singh will campaign in Moti Nagar and Model Town Assembly constituencies this evening. Punjab Chief Minister Bhagwant Mann will also hold a roadshow in Kasturba Nagar constituency followed by public meetings in Mehrauli and Chhatarpur Assembly this evening. Senior Congress leader Rahul Gandhi will hold a mega rally in Mustafabad constituency in favour of party candidate Ali Mehdi. Delhi Congress President Devendra Yadav and other prominent leaders of the party will release the theme song of the party for the Delhi polls this afternoon.

**<><><> Bhanu/Bhupendra/1140**

**BS DP-I 23.01.2025**

**JAISHANKAR-US VISIT**

External Affairs Minister Dr. S Jaishankar has said that there have been no talks with Pakistan on resumption of trade with India. He has clarified that it was Pakistan's administration which made the decisions in 2019 to discontinue trading with India. Speaking to the press in Washington DC yesterday, Dr. Jaishankar reiterated India's longstanding concern regarding the Most Favored Nation (MFN) status which India had extended to Pakistan but Pakistan did not reciprocate.

**(S/B- Jaishankar)**

Highlighting the strong bond between India and US, Dr Jaishankar emphasized that both nations share a very strong degree of trust and convergence. He also underlined that two nations share a sense of global good and are committed to serving their national interests while building their bilateral partnership.

**<><><> PALLAVI/BHUPENDRA/1154 HRS**